TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్    సంపుటి :01    సంచిక : 135    మంగళవారం 07-01-2025    పేజీలు :05    వేల : 05/-

## రెండవ అతిపెద్ద ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి






**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 06 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించిన ఈ ఫ్లై ఓవర్ ను నేడు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ ఫ్లైఓవర్ ద్వారా బెంగళూరు హైవే కు ట్రాఫిక్ అంతరాయం తగ్గుతుందని పేర్కొన్నారు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ను స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులతో కలిసి ప్రారంభించిన సీఎం రేవంత్.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో అతిపెద్ద ఫ్లై ఓవర్ పీవీ ఎక్స్ప్రెస్ వే ను నిర్మించుకున్నామని, మళ్లీ ఇప్పుడు రెండవ అతిపెద్ద ఫ్లై ఓవర్ ను నిర్మించుకొని మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నామన్నారు. ఈ ఫ్లై ఓవర్ కు డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సూచిస్తున్నానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు.హైదరాబాద్ నగర అభివృద్ధికి మెట్రో విస్తరణ, మూసి పునరుజ్జీవం వంటి ప్రాజెక్టులు చేపట్టవలసిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తాము హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితోనైనా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ఎంఐఎం ను కలుపుకొని ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము రాజకీయాలు చేసేది ఎన్నికల సమయంలో మాత్రమేనని నగర అభివృద్ధిలో అందరితో కలిసి ముందుకు వెళ్తామన్నారు.ఇక తెలంగాణ రాష్ట్రంలో రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే అభివృద్ధిలో తెలంగాణ మరింత ముందుకు దూసుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఓల్డ్ సిటీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ.. ఒరిజినల్ హైదరాబాద్ అంటూ వ్యాఖ్యానించారు. మీర్ ఆలం ట్యాంక్ పై కేబుల్ బ్రిడ్జి నిర్మించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.త్వరలోనే గోషామహల్ ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పనులు పూర్తి చేసే బాధ్యత ఇక్కడ ప్రజాప్రతినిధులు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## జర్నలిస్టు మర్డర్ కేసులో నింధితుడి అరెస్ట్

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 06 :** కాంట్రాక్టుల్లో రూ.120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేశ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు సురేష్ చంద్రకర్‌ను ఆదివారం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం హైదరాబాద్‌లో అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. చత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన ఈ మర్డర్ కేసులో దారుణ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.వృత్తిరీత్యా కాంట్రాక్టర్ అయిన నిందితుడు జనవరి 3న జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ హత్య వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో సిట్ ఆదివారం అర్ధరాత్రి సురేష్ చంద్రకర్‌ను హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అరెస్ట్ చేసింది. నిందితుడిని సోమవారం ఉదయం బీజాపూర్‌కు తీసుకువచ్చి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కేసులో సురేష్ చంద్రకర్ సోదరులు రితేష్ చంద్రకర్, దినేష్ చంద్రకర్, సూపర్‌వైజర్ మహేంద్ర రామ్‌టేకేలను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రితేశ్‌ను రాయ్‌పూర్‌లో, దినేశ్, మహేంద్రలను బీజాపూర్‌లో అరెస్టు చేశారు.ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ (33) జనవరి 1న అదృశ్యమయ్యాడు. బీజాపూర్ పట్టణంలోని చత్తన్‌పర బస్తీలో సురేష్ చంద్రకర్‌కు చెందిన సెప్టిక్ ట్యాంక్‌లో అతని మృతదేహం జనవరి 3న లభ్యమైంది. మరణించిన వ్యక్తి ఎన్డిటివి న్యూస్ ఛానెల్‌లో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్నాడు. 1.59 లక్షల మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్న ‘బస్తర్ జంక్షన్’ అనే యూట్యూబ్ ఛానెల్‌ని కూడా నడుపుతున్నాడు. బీజాపూర్‌లో రోడ్డు నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఓ వార్త డిసెంబర్ 25న ఎన్డిటివిలో ప్రచురణ అయింది. గంగలూరు నుంచి హిరోలి వరకు రూ.120 కోట్లతో చేపట్టిన రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగినట్లు ఆరోపించాడు. దీంతో ఈ నిర్మాణ పనుల కాంట్రాక్టర్ సురేశ్ చంద్రాకర్.. జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్‌పై కక్ష్య పెట్టుకున్నాడు. అప్పటికే రంగంలోకి దిగిన అధికారులు కాంట్రాక్టర్‌కు చెందిన మూడు బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో ఉంచారు. ఆ తర్వాత కనిపించకుండా పోయిన ముఖేష్.. సురేశ్ చంద్రాకర్‌కు చెందిన సెప్టిక్ ట్యాంక్‌లో శవమై కనిపించాడు. పోలీసులు అతడి చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా గుర్తించారు.ఇక పోస్టుమార్టం రిపోర్టులో మరిన్ని విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హంతకులు అతడిని దారుణంగా కొట్టి, గుండెను చీల్చి బయటకు తీసినట్లు పోస్టుమార్టంలో తేలింది. అంతేకాకుండా అతడి కాలేయం నాలుగు ముక్కలైనట్లు గుర్తించారు. అతడి పక్కటెముకలు ఐదు చోట్ల, తలపై 15 చోట్ల ఎముకలు విరిగిపోయాయని వైద్యులు తెలిపారు. తమ 12 ఏళ్ల కెరీర్‌లో ఇంత భయానక హత్యను ఎన్నడూ చూడలేదని వెల్లడించారు. ఇద్దరు కంటే ఎక్కువమందే ఈ హత్యలో పాల్గొన్నట్లు అనుమానం వ్యక్తంచేశారు.





## బెంగళూరులో బాలుడికి హెచ్.ఎమ్.పివి వైరస్

**బెంగళూరు (మన వెలుగు) జనవరి 06 :** మన దేశంలో తొలి హెచ్ఎంపీవీ కేసును బెంగళూరులో గుర్తించారు. నగరానికి చెందిన 8 నెలల బాలుడికి హెచ్ఎంపీవీ వైరస్ సోకినట్లు వైద్యులు నిర్ధారించారు.చైనా వైరస్ హెచ్ఎంపీవీ లక్షణాలతో ఉన్న చిన్నారి ఆస్పత్రిలో చేరినట్లు ధృవీకరించిన కర్నాటక ఆరోగ్యశాఖ .. ప్రైవేట్ ల్యాబ్ పరీక్షల్లో ఇది తేలినట్లు తెలిపింది. స్వతంత్రంగా మాత్రం ప్రభుత్వ ల్యాబ్ లో ఇంకా ధృవీకరణ కాలేదు. వాస్తవానికి హెచ్ఎంపీవీ వైరస్ ప్రధానంగా పిల్లలను ప్రభావితం చేస్తుందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 0.7 శాతం ఫ్లూ కేసుల్లో ఉన్నట్లు నిర్ధారించారు. అయితే, కర్నాటక ఆరోగ్య శాఖ అధికారులు కూడా తాజా వైరస్ పై ఎక్కువగా సమాచారం లేదని చెప్తున్నారు. చైనాలో హెచ్ఎంపీవీ వ్యాప్తి చెందుతుందనే ఊహాగానాల నేపథ్యంలో భారత్ లో మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇక్కడి అధికారులు ఇప్పటికే ప్రకటించారు. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉందన్న ప్రచారం సోషల్ మీడియాలో సాగుతోంది. దీంతో కరోనా తరహాలో ఇది కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్న భయాలు పెరుగుతున్నాయి.




## చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 06 :** దాదాపు 100 సంవత్సరాల తర్వాత హైదరాబాద్ నగరంలో రూపుదిద్దుకున్న మరో నూతన రైల్వేస్టేషన్ చర్లపల్లి టెర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభించారు.చెన్నై సెంట్రల్–హైదరాబాద్– చెన్నై సెంట్రల్ (12603/12604) సూపర్ ఫాస్ట్ ను మార్చి 7వ తేదీ నుంచి చర్లపల్లికి మార్చారు. ఇకనుంచి ఆ రైలు చర్లపల్లి నుంచి ప్రారంభమవుతుంది. చెన్నై నుంచి వచ్చేటప్పుడు చర్లపల్లి వరకే వస్తుంది. అలాగే మార్చి 12వ తేదీ నుంచి గోరఖ్‌పుర్– సికింద్రాబాద్– గోరఖ్‌పుర్ ఎక్స్‌ప్రెస్ (12589/12590) కూడా సికింద్రాబాద్ నుంచి చర్లపల్లికి మార్చారు.సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరే మూడు రైళ్లకు చర్లపల్లి టెర్మినల్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. జనవరి 7వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమలు కానుంది. సికింద్రాబాద్–సిర్పూర్‌కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (12757) ఉదయం 8.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరుతుంది. 8.32కి చర్లపల్లికి చేరుకుంటుంది. ఒక నిముషం హాల్టింగ్ తర్వాత బయలుదేరుతుంది. అలాగే సిర్పూర్‌కాగజ్‌నగర్–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12757) చర్లపల్లికి రాత్రి 7.02 గంటలకు చేరుకొని ఒక నిముషం తర్వాత సికింద్రాబాద్ కు బయలుదేరుతుంది.గుంటూరు–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (17201) ఇంటర్ సిటీ మధ్యాహ్నం 12.41కి, సికింద్రాబాద్–గుంటూరు ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ (17202) మధ్యాహ్నం 12.50కి చర్లపల్లిలో ఆగి ఒక నిముషం తర్వాత బయలుదేరతాయి. సికింద్రాబాద్–సిర్పూర్‌కాగజ్‌నగర్ (17233) మధ్యాహ్నం 3.47కి, సిర్పూర్‌కాగజ్‌నగర్–సికింద్రాబాద్ (17234) ఉదయం 9.20కి చర్లపల్లిలో ఒక నిముషం ఆగి బయలుదేరతాయి. సంక్రాంతి రద్దీని తట్టుకునేందుకు నడుపుతున్న ప్రత్యేక రైళ్లను కూడా చర్లపల్లి నుంచే నడుపుతున్నారు. భవిష్యత్తులో షాలిమార్, హౌరా, సంత్రాగచ్చి, న్యూఢిల్లీ తదితర దూర ప్రాంతాలకు నడిచే రైళ్లను కూడా చర్లపల్లి నుంచి ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఆర్డీవోకు ఆటో యూనియన్ సభ్యుల వినతి



**ముధోల్ ( మన వెలుగు) జనవరి 06 :** బైంసా పట్టణం లో తమరితో మనవి చేయునది ఏమనగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆటో డైవర్సకు 12,000 రూలు ఇవ్వాలని ఆట్ డ్రైవర్స్ మీతో విన్నవించు కోవడం జరుగుతుంది. ఎందుకంటే ప్రభుత్వం ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి, మా బతుకులు ఆగమాగం చేసింది. కనీసం మాకు పని లేక పోవడం వల్ల అర్ధంతరంగా రోడ్డు, పై వస్తా మని మా కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని కూడా ఆలోచన చేయలేదు. 12,000 రూలు ఇస్తానని హామి ఇచ్చి సంవత్సర కాలం గడిచిన ఇప్పటి వరకు దాని ఊసు ఎత్తలేదు. రోజుకు దాదాపు 20 కి/మే. ల దూరం ప్రయాణం చేస్తు ఆకలితో అలమటిస్తూ, పెరిగిన పేట్రోల్, డిజిల్ ధరలను తట్టుకుంటు కొంత డబ్బును సంపాదించుకుందామని అనుకుంటే పెట్రోల్, డిజిల్ కె ఉన్న కష్టమంతా పోతుంది.మా పిల్లల భవిష్యత్, చదువులు,ఆరోగ్య పరిస్థితుల గురించి చెప్పే అవసరం లేదు.కాబట్టి ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశం పెట్టి వారికి న్యాయం చేయలని కోరుతున్నం.లేని మేడల భవిష్యత్ లో పోరాటం చేయడానికి సిద్ధంగా వున్నాం.

ఈ కార్యక్రమం లో షేక్ పాష, సిందే గణేష్, ముత్యం,మహేందర్,లక్ష్మణ్, రతన్, విట్టల్,సల్మాన్,రఫీ, రవి, నరేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎస్ఐకి వినతి పత్రం అందజేత



**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) జనవరి 06 :** యువజన సంఘల ఆధ్వర్యంలో సోమవారం మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్, డిపో సర్కిల్ వద్ద ట్రాఫిక్ కు అంతరాయం ఎక్కువగా ఉందని ఒక కానిస్టేబుల్ నియమించాలని ఎస్ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు దోమకొండ రమేష్, ఆర్మూర్ రంజిత్, జెట్టి నరేందర్, రాజు, సునీల్ పురుషోత్తం పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్కరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు.ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరే షన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్,డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నా రు.

# అందుబాటులో పాస్పేట్ సాల్యూబ్ లైసింగ్ బాక్టీరియా

## - మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ



**నారాయణ పేట (మన వెలుగు) జనవరి 06 :** అందుబాటులో ఫాస్పేట్ సాల్యూబులైసింగ్ బ్యాక్టీరియా ఉందని,పూర్తి ధర 40/కిలో, సబ్సిడీ 50 శాతం ఉంటుంద ని,అమ్మకపు ధర 20/కిలో ఉంటుందని మండల వ్యవసా య అధికారి రామకృష్ణ తెలిపారు, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.....ఫాస్ఫేట్ సాల్యూబులైసింగ్ బ్యాక్టీరియా పిఎస్బి కాల్షియం అధికంగా ఉండే నేలల్లో ఫాస్ఫరస్ ఎరువులు వాడినప్పుడు, అవి కాల్షియం ఫాస్ఫేట్‌గా మారి మొక్కలకు అందుబాటులో లేకుండా పోతాయి. ఈ పిఎస్బి బ్యాక్టీరియా అందుబాటులో లేని ఫాస్ఫేట్‌ను కరిగించి మొక్కలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఉపయోగపడుతుంది.ఉపయోగ విధానం. ఈ పిఎస్బిని 5 కిలోలు/హెక్టార్, కంపోస్ట్ ఎరువుతో లేదా ఇసుకతో కలిపి నేలపై చల్లాలి. దీని ఫలితంగా పంట దిగుబడులు 15-20 శాతం వరకు పెరుగుతాయి. అదేవిధంగా, ఫాస్ఫేట్ ఎరువుల వాడకాన్ని 10-15 శాతం తగ్గించుకోవచ్చు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**బాసర (మన వెలుగు) జనవరి 06 :** ప్రజలకు అత్యవసరమైన విద్యా,వైద్యసేవల్లో రాజకీయాలు చేయమని, అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం అందించే పథకాలు తప్పనిసరిగా అందచేసేందుకు ఎమ్మెల్యే. రామారావు పటేల్ పవర్ కృషి చేస్తున్నారన్నారు.ప్రజలకు అత్యవసరమైన విద్యా,వైద్యసేవల్లో రాజకీయాలు చేయమని, అర్హులైన నిరుపేదలందరి ప్రభుత్వం అందించే పథకాలు తప్పనిసరిగా అందచేస్తామని ఎమ్మెల్యే. రామారావు పటేల్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ నాయకులు డాక్టర్.కొండూరి ప్రతాప్ రావు.మాజీ జెడ్పిటిసి.పోగుల రాజేశ్వర్. జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి.పుట్నాల సాయినాథ్ పటేల్ తో కలసి పార్టీ కార్యాలయంలో 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పాలకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు విషయంలో రాజకీయాలు చేశారని,కొన్ని చెక్కులు మంజూరు అయినా నేటికి లబ్ధిదారులకు అందలేదన్నారు. పేదప్రజలకు అందించే పథకాల విషయంలో రాజకీయాలు చేసే బ్రతికే జీవితం వ్యర్థమని పేర్కొన్నారు. పేద ప్రజలకు అందించే వైద్యం,విద్యా విషయల్లో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో మధ్య దళారులను నమ్మొద్దని నేరుగా మన ఎమ్మెల్యే కు,లేదా మండల కేంద్రంలోని మా పార్టీ సీనియర్ నాయకులను సంప్రదించాలని లబ్ధిదారులకు సూచించారు.చెక్కుల మంజూరులో ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తేవాలన్నారు డాక్టర్.కొండూరి.ప్రతాప్ రావు.వీరి వెంట చాకలి సాయినాథ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జల శుద్ధికి దారేది



**బాసర (మన వెలుగు) జనవరి 06 :** భారతదేశంలోనే ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు గోదావరి నదిలో స్నానం ఆచరించి వాటినే పవిత్ర నీటిగా భావించి వారి నివాసల్లోకి తీసుకెళ్లడం ఆనవాయితీ. అలాంటి పవిత్ర గోదావరి నది అంచుల నిండా ప్లాస్టిక్ మరియు కొబ్బరి పీచులతో నీటి కాలుష్యం జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండటం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తక్కువ భక్తులు సందర్శించినప్పుడే పరిస్థితి ఈ విధంగా ఉంటే.. వచ్చే సంక్రాంతి సెలవులకు భారీగా దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి నదీ పరివాహక జలాలను శుద్ధి చేయాల్సిందిగా కోరుచున్నారు.

# వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి

**గొల్లపెల్లి (మన వెలుగు) జనవరి 06 :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం భీమరాజు పల్లి గ్రామానికి చెందిన ఆకుల రాజకుమార్ (18) గత కొన్ని సంవత్సరాలుగా మానసిక వైకల్యంతో బాధపడుతున్నా డు.ఈ నెల 4న ఉదయం 11 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. సోమవారం భీమరాజుపల్లి శివారులోని మామిడి పల్లి లచ్చయ్య వ్యవసాయ బావిలో శవంగా కనిపించాడు.అతడి తల్లి ఆకుల భాగ్య తన కొడుకు మానసిక వైకల్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### – పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా వెంకటపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు.రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ కు దేవాలయ



వేద పండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో ను పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.అనంతరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ మరియు ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి, రామప్ప హరిత కాటేజ్ లను సందర్శించారు.ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ మాట్లాడుతూ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60 కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు, ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్స్ పిలిచి బాగా చేస్తున్నారనీ, టైం లో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు.రామప్ప టెంపుల్ లో సౌండ్ అండ్ లైట్ షో గురించి ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించి ఏ విధంగా లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలో, ఏప్పటివరకు చేస్తారనే విషయాలను చర్చించారు.అదేవిధంగా టెంపుల్ లోని కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. తొందరగా కళ్యాణ మండపం పనులు పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని కోరారు.వచ్చిన పర్యాటకులకు ఇక్కడ ఒక ఖాళీ ప్లేస్ ఉన్నదని భావం రాకుండా తొందరగా ఆ కళ్యాణ మండపాన్ని పునరుద్ధరించాలని ఏఎస్ఐ అధికారులను సూచించారు. టెంపుల్ పరిసరాలలో ల్యాండ్ గురించి టూరిజం కి ఏ విధమైన లాండ్స్ ఇచ్చారు. ఎన్ని ఎకరాలు ఇచ్చారు. ఏ విధమైన డెవలప్మెంట్ చేయబోతున్నారు అనే వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రామప్ప టెంపుల్ కి వచ్చిన పర్యాటకులతో స్మితా సబర్వాల్ పర్యాటకులను అడిగి మీరు దేనికి వచ్చారు వచ్చి ఏం నేర్చుకున్నారు ఇక్కడ ఎంతసేపు ఉంటున్నారు ఇక్కడ నుంచి ఏక్కడికి వెళ్తారు. ఇక్కడ ఇంకా ఏమైన వసతులు అవసరం ఉన్నాయా అని పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. తద్వారా పర్యాటకుల ఆలోచన మేరకు ఏ విధంగా ఇక్కడ పర్యాటకులకు ఏర్పాట్లు, సౌకర్యాలు చేయాలో టూరిజం ఎండి, కలెక్టర్ సూచనలు చేశారు. అక్కడి నుండి రామప్ప టెంపుల్ కి వెళ్లే దారిలో తూర్పు ద్వారానికి వెళుతున్న క్రమంలో ఉన్న రోడ్డుని వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.రామప్ప విశిష్టతను హెరిటేజ్ని ప్రతిబింబించే విధంగా ఎంట్రెన్స్ గేటు మరియు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని టూరిజం ఎండి కి సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్ మరియు ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్ వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయితి రాజ్, ఇర్రిగేషన్ శాఖ అధికారులు, తదిత రులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి (మన వెలుగు) జనవరి 06 :** శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు మారబోయిన బిక్షపతి యాదవ్ జన్మదినాన్ని పురష్కరించుకొని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాల్వవాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బిక్షపతి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం



ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టారని, ఆయన చూపించిన మార్గంలో తాను కూడా ప్రజలకు సేవ చేయాలని అభిలషిస్తున్నానని తెలిపారు.తన గురువు బిక్షపతి యాదవ్ పుట్టినరోజు నాడే తనపుట్టిన రోజు కూడా కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో బిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్ ఆశీస్సులతోనే తన రాజకీయ ప్రస్థానం మొదలయిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్తలు తప్పనిసరి

### – బాలానగర్ సీఐ నర్సింహా రాజు

**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 06 :** సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు.. సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే




సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకో వాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరా దు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకో వాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకో వడం సురక్షితం.హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది.తాళం వేయ డం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా,లేరా, అనేది తెలియదు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్స్టేషన్కు సమాచారం అందించాలి.నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బాధపడతారని తెలిసిన పార్టీ మారక తప్పలేదు ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** బీఆర్ఎస్ నాయకులు కొంత బాధపడతారని తెలిసిన నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారక తప్పలేదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం పట్టణంలోని పలు వార్డులలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రతిపక్షంలో ఉంటే నిధుల మంజూరుకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనే అన్ని ఆలోచించి పార్టీ మారినట్లు తెలిపారు.ఇక జగిత్యాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇప్పటికే 100 కోట్లకు పైగా నిధులు నియోజకవర్గానికి మంజూరు అయినట్లు వివరించారు.



పొరుగున ఉన్న జిల్లాలో నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ ఓటమి పాలాయిందని పక్కనే ఉన్న కోరుట్ల తో చూసుకుంటే జగిత్యాలలో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల సహకారంతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఒక పార్టీకి వ్యతిరేకంగా తాను ఉండనని తానను గెలిపించిన వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.నాలాలను అక్రమించడం వల్లే వరద నీరు ఇళ్లలోకి చేరుకుందని హైడ్రా చేపడుతున్న కూల్చివేతలు ప్రజల సౌకర్యం కోసమే అని ఎమ్మెల్యే అన్నారు.మోతే చెరువు అభివృద్ధికై రెండు కోట్ల 80 లక్షలకు పైగా నిధులు మంజూరైనట్లు తెలిపిన ఎమ్మెల్యే నీటి శుద్ధి కోసం మరిన్ని ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు గతంలో చింతకుంట చెరువు సమీపంలో నిర్మించిన డ్రైనేజీ పనికి రాకుండా పోయిందని అధికారులు సరైన ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

# పర్యాటకులను ఆకర్షించేల బ్లాక్ బెర్రీ దివి

## - పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** సోమవారం రాత్రి తాడ్వాయి మండలములోనీ మొండ్యాల తొగు సమీపం లోనీ బ్లాక్ బెర్రీ దీవిని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా, అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చాలా బాగా ఏర్పాట్లు చేశారనీ కలెక్టర్ కు అభినందించారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఎస్పీ అశోక్ కుమార్ కు ఆహ్వానం




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** శుక్రవారం నిర్వహించబడే జగిత్యాల జిల్లా ధర్మపురి దేవాలయం లో ముక్కోటి ఏకాదశి ఉత్సవం లో పాల్గొనవలసినదిగా కోరుతూ సోమవారం సాయంత్రం జగిత్యాల లోని ఎస్పీ అశోక్ కుమార్ ఛాంబర్లో దేవస్థానము కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆహ్వాన పత్రిక తో పాటు శేష వస్త్ర ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, కార్యనిర్వహణా ధికారి,తదితరులు పాల్గొన్నారు

# కోడీమ్యాల ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 06 :** జగిత్యాల జిల్లా కోడీమ్యాల ఎస్ఐ పై ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. బాధితుడు.ఇటీవల తనను ఎస్ఐ సందీప్ చితకబాదాడని ఆరోపించాడు.ఎస్సై కొట్టిన దెబ్బలకు తన కర్ణభేరి పగిలిందని ఆరోపించాడు. ట్రీట్ మెంట్ తీసుకున్న తర్వాత ఎస్పీ అశోక్ కుమార్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపాడు బాధితులు రాజేందర్.పోలీసులను గమనించ కుండా వెళ్లినందుకు తనను ఎస్ ఐ చితకబాదాడని.. ఇంటికి వచ్చి మరి ఈడ్చు కుంటూ కొట్టాడని చెప్పాడు బాధితుడు.. ఆ సమయంలో తన భార్య పిల్లలు కాళ్లు మొక్కినా ఎస్సై సందీప్ కానిస్టేబుల్ రాకేష్ కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు బాధితుడు అందరూ చూస్తుండగా కొట్టారని.. ఎస్సై లాఠీ కూడా విరిగిందని బాధితులు చెప్పాడు. ఎస్సై సందీప్ భూ తగాదాల్లోనూ తలదుర్చుడని మరో బాధితుడు ఎస్పీకి ఫిర్యాదు చేశాడు

# అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత



**నారాయణ పేట (మన వెలుగు) జనవరి 06 :** నారాయణ పేట జిల్లా కొత్త పల్లి మండలం నిడ్జింత గ్రామం లో రాఘవేందర్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం అక్రమంగా నిలువచేసిన రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ రాములాల్ తెలిపారు.మొత్తం 30 కింటల్లా బియ్యం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.దామరగిద్ద మండలం సృజనాపూర్ గ్రామంలో శ్రీకాంత్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 20 కింటల్లో రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు

# స్ప్రింక్లర్ లను ఎత్తుకెళ్తున్న గుర్తుతెలియని దుండగులు



**ముధోల్ (మన వెలుగు) జనవరి 06 :** ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నకు అడవి జంతువుల నుండే కాకుండా గుర్తు తెలియని దుండగుల నుండి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రమైన ముధోల్ లోని భైంసా–బాసర జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఆసర దారి పక్కన ఉన్న పంట పొలాల నుండి గుర్తు తెలియని దుండగులు స్ప్రింక్లర్లను ఎత్తుకెళ్లినట్లు రైతులు పెరుకుంటున్నారు. ఇప్పటికే కాతా పూత మీద ఉన్న శనగ పంటకు రాత్రనకా పగలనకా నీళ్లను ఇస్తున్నారు. రాత్రి సమయాల్లో స్ప్రింక్లర్ ద్వారా నీళ్లను ఇచ్చి ఇంటికి రైతులు తిరిగి వస్తున్నారు. అయితే ఉదయం మళ్లీ నీళ్లు ఇవ్వడానికి వెళ్లిన సమయంలో స్ప్రింక్లర్లు మాయం కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఒక్కొక్క స్ప్రింక్లర్ ధర దాదాపు 1500 వరకు ఉంటుందని రైతులు తెలిపారు. ఒక్కొక్క రైతుకు సంబంధించిన నాలుగు నుండి ఐదు వరకు స్ప్రింక్లర్లు ఎత్తుకెళ్లడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని పేర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో చలిలోనే పంటను రక్షించుకోవడంతో పాటు స్ప్రింక్లర్ రక్షణకు సైతం రైతులు వంతుల వారీగా పంట పొలాల్లోనే జాగారం చేస్తున్నారు. స్ప్రింక్లర్లు ఎత్తుకెళ్తున్న విషయమై స్థానిక అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్తామని రైతులు తెలిపారు.

# ఓపెన్ జిమ్ కు కరువైన సంరక్షణ



**ముధోల్ (మన వెలుగు) జనవరి 06 :** ప్రస్తుత ఆధునిక యుగంలో శారీరక మానసిక ఒత్తిడితో ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతు న్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాయామమే అన్ని రోగాలకు మందు అని తెలిసిన విషయమే. గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసింది. మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం – సాయంత్రం వేళల్లో యువకులు విద్యార్థులు స్థానికులు వ్యాయామం కొరకు క్రీడా మైదానానికి విధిగా వెళుతుంటారు. అయితే వివిధ రకాల కసరతులు చేయడానికి పట్టణాల్లోనే జిమ్ లు అందుబాటులో ఉండేవి. స్థానికంగానే ఓపెన్ జిమ్ అందుబాటులోకి రావడంతో వామ్ అప్ చేయడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. స్థానికులు సైతం క్రీడా మైదానానికి ఓపెన్ జిమ్ లో ఏర్పాటు చేసిన పరికరాలతో వ్యాయామం చేసేవారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎన్నో వేల సంవత్సరాల నుండి మహా ఋషులు మానవునికి బోధించారు. దీంతో ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉంటూ వ్యాయామం యోగ మెడిటేషన్ చేస్తున్నారు. అయితే రాను రాను ఓపెన్ జిమ్ నిర్వహణ పై దృష్టి సారించకపోవడం వల్ల పరికరాలు విరిగిపోయాయి. అదేవిధంగా చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ ఫినిషింగ్ సైతం నేలకొరిగింది. దీంతో ఎంతో విలువైన జిమ్ పరికరాలు స్థానికులకు పనికి రాకుండా పోతున్నాయని వాపోతున్నారు. స్థానిక అధికారులు స్పందించి ఓపెన్ జిమ్ లో విరిగిన పరికరాలను సరి చేయడంతో పాటు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

# బెల్తరోడ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని




**ముధోల్ (మన వెలుగు) జనవరి 06 :** తానూర్ మండలం రెండు మండలాలుగా విభజించాలని గత ప్రభుత్వ హయాంలో బెల్ తోరోడ గ్రామాన్ని మండలం గా జీవను విడుదల చేసింది కానీ ఇప్పటివరకు మండలాన్ని ప్రకటించలేదు కాబట్టి దయచేసి నూతనంగా బెల్తరోడా గ్రామాన్ని మండలంగా వెంటనే ప్రకటించాలని మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గ్రామపంచాయతీ మంత్రి సీతక్క , వారిని కి మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో ఈరోజు తానూర్ మండలం మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ మరియు అటల్ దేవదాస్ బెల్ తోరోడ గ్రామాన్ని మండలం గా వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్రంలో 11 మండలాలను నూతనంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అందులో మా గ్రామం బెల్ తరోడ గ్రామం కూడా మండలం గా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# సంక్రాంతి వేల చైనా మాంజాతో జాగ్రత్త




**ముధోల్ (మన వెలుగు) జనవరి 06 :** సంక్రాంతి వేళ గాలిపటాలు ఎగరవేయడానికి నిషేదిత చైనా మాంజా దారాన్ని ఉపయోగించరాదని ముధోల్ ఎస్ ఐ సంజీవ్ కుమార్ సోమవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు చైనా మాంజా ఎంతో డెంజర్ అని తెలిసిన విచ్చలవిడిగా అమ్ముతుండటం నేరమన్నారు.దీంతో మనుషుల ప్రాణాలకు , పక్షుల ప్రాణాలకు ముప్పు పొంచి వుందిఅని పేర్కొన్నారు . చైనా మాంజాను ఎవరైనా అమ్మిన , ఉపయోగించిన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవిషయం ను ప్రతి ఒక్కరు గమనించి చైనా మంజాను ఉపయోగించకుండా చూడాలని ఆయన కోరారు.

# పూజారి ఇంట్లోకి చిరుత

**నంద్యాల (మన వెలుగు) జనవరి 06 :** నంద్యాల జిల్లా శ్రీశైలంలో పాతాళ గంగ మెట్ల మార్గంలో పూజారి సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి అర్ధరాత్రి చిరుత పులి చొరబడింది. ఆ ఇంటి పరిసరాల్లో ఆహారం కోసం వెతుకుతూ ఎలాంటి ఆహారం దొరక్కపోవడంతో చిరుత నెమ్మదిగా అక్కడినుంచి వెళ్లిపోయింది. చిరుత పులి దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఉదయం సీసీ పుటేజీ చూసి వారు షాక్ గురయ్యారు. గత కొన్ని నెలలుగా శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో నిత్యం చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది. దీంతో రాత్రుళ్లు బయటకు రావాలంటే స్థానికులు భయపడుతున్నారు. ఈ క్రమంలో దేవస్థానం అధికారులు, అటవీశాఖ అధికారులు స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అక్కా చెల్లెళ్ళు సజీవ దహనం

**బాపట్ల (మన వెలుగు) జనవరి 06 :** బాపట్ల జిల్లాలోని పర్చూరులో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇంట్లో మంటలు చెలరేగి అక్కా చెల్లెళ్ళు సజీవ దహనం అయ్యారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పర్చూరు రామాలయం వీధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దాసరి వెంకటేశ్వర్లుకు చెందిన ఇంట్లో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే తేరుకున్న తల్లి లక్ష్మీరాజ్యం కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఇంట్లో మంటల్లో చిక్కుకున్న తన ఇద్దరు కుమార్తెలను కాపాడటానికి తల్లి చేసిన ప్రయత్నం విఫలమైంది. దీంతో అగ్నిప్రమాదంలో చిక్కుకుని కదలలేని స్థితిలో వికలాంగురాలిగా ఉన్న అక్క దాసరి నాగమణి (34), చెల్లెలు దాసరి మాధవి లత (30) సజీవ దహనమయ్యారు. కళ్ళ ముందే ఇద్దరు కూతుళ్ళు సజీవ దహనం అవుతుండటంతో తల్లి తల్లడిల్లిపోయింది. గుండెలవిసేలా రోదించింది.